

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 11 | జనవరి | 2023 | పేజీలు : 4




# గంజాయి రవాణా ముఠా అరెస్ట్

**22 కేజీల ప్యాకెట్లు స్వాధీనం, 5గురు అదుపులో..**
**హుజుర్‌నగర్, గరిడేపల్లి, నడిగుడెంల ఠాణా పరిధిలలో సంఘటన**
**మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్**

**సూర్యాపేట జనవరి 10 మనం ప్రతినిధిః** జిల్లాలోని హుజుర్‌న గర్, గరిడేపల్లి, నడిగుడెం పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో మంగళవారం పోలీస్ వాహనాల తనిఖీలలో భాగంగా గంజాయిని రవాణ చేస్తున్న 5గురు నిందితులను అధుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయికి సంబంధించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారంపై తనిఖీల్లో భాగంగా హుజుర్‌నగర్‌మీదుగా వెళుతున్న అనుమానంగా ఉన్న కారును హుజుర్‌నగర్ సీఐ ఆధ్వర్యంలో చెక్ చేయగా 20 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధినం చేసుకొవడం జరిగింది. అలాగే గరిడేపల్లిలో కూడా నడుచుకుంటు వెళుతున్న ఒక వ్యక్తి వద్ద 1 కేజీ గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, బస్సులో అనువానంగా ప్రయాణిస్తున్న ఇద్దరిని నడిగుడెం పోలిసులు అదుపులోకి తీసుకుని వారి నుండి 1.5 కేజీ గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న 5 గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు పేర్కొన్నారు. హైదారాబాద్ కు చెందిన ఠాగుర్ నిఖీల్‌సింగ్, సారగండ్ల మహేష్, రోహన్ రాజ్, పుట్కాల్ తివారీ నలుగురు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాందించాలని ఆశతో అరకు పరిసర ప్రాంతాలలో గంజాయిని కొనుగోలు చేసి హైదారాబాద్‌కు తరలిస్తు డబ్బు సంపాంధిస్తుంటారు ఈ నెల 5వ తేదిన జూమ్‌లో క్యాబ్ బుక్ చేసుకుని 20 కేజీల గంజాయిని కొనుగోలు చేసి రాజధానికి తరలించాల్సి ఉండగా, పోలీస్ తనిఖీలకు బయపడి 4 రోజుల పాటు అరకులో లాడ్జీని తీసుకుని 9వ తేదిన కొనుగోలు చేసి గంజాయిని తీసుకుని హైదారాబాద్‌కు వెళ్లాల్సి ఉండగా రోహన్‌రాజ్, పుట్కాల్ తివారీ బస్సులో హైదారాబాద్‌కు చేరుకోగా హుజుర్‌నగర్ మీదుగా హైదారాబాద్‌కు వెళుతున్న ఠాగుర్ నిఖిల్‌సింగ్, సారగండ్ల మహేష్ పోలీసుల తనిఖీలలో పట్టుబడ్డారు. వీరి నుండి టాటా పంచ్ కారు, రెండు సెల్ ఫోన్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నడిగుడెం పిఎస్‌కు సంబంధించి కేసులో ఎపి కి చెందిన విజయ్‌కూమార్ బంగారు రాజు హైదారాబాద్ హస్టల్ ఉంటు ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నారు. స్నేహితులతో కలిసి గంజాయి సేవించే అల వాటు ఉండగా వచ్చిన జీతం సరిపోక పోవడంతో వైజాగ్ నుండి 3 నెలలకు ఒకసారి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకుంటు జల్సాకు అలావాటు పడ్డారు. ఈ క్రమంలో 1.50 కేజీల గంజాయిని కొనుగోలు చేసుకుని హైదారాబాద్‌కు వెళుతుండగా మార్గమద్యంలో నడిగుడెం వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. గరిడేపల్లి పిఎస్‌కు చెందిన కేసులో నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన పురం గణేష్ పారమెడికల్ చదువును మద్యలో బంద్‌చేసి కూలీ పని చేస్తు గంజాయికి అలవాటు పడ్డాడు. దాచేపల్లి వద్ద గుర్తు తెలియని వ్యక్తి వద్ద 800 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి గ రిడేపల్లిలో సంచరిస్తుండగా పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధినం చేసుకుని అతని నుండి సమాచారం రాబట్టారు. యువత గంజాయి బారీన పడకుండా, జాగ్రత్తగా ఉండాలని ఎస్పీతెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ కొదాడ వెంకటేశ్వర్లు, సీఐలు ఆంజనేయులు, రామలింగరెడ్డి, ఎస్సైలు ఏడుకొండలు, వెంకట్‌రెడ్డి, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి ఆశలను తిప్పికొట్టే సత్తా ఎర్ర జెండాది

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**సూర్యాపేట టౌన్ జనవరి 10 మనం న్యూస్ః** బిజేపి కలలను కల్లలు చేసే సత్తా కమ్యూనిస్టులకు ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ఇటివల మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో బిజేపిని ఓడించేందుకు ఎంతో కృషిని పార్టీ చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించని బిజేపి నాయకులు రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక అర్హతను కొల్పోయారని పేర్కొన్నారు. అదేవిధంగా వామపక్షాలు బలంగా ఉన్న జిల్లాలో తన పాగను వేయాలని ఆ పార్టీ చూస్తోందని, అందుకోసం ఇతర పార్టీలో ఉన్న బలమైన నాయకులను తమ పార్టీలోకి లాక్కునేందుకు ప్రలోభాలకు గురి చేస్తుందని విమర్శించారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరవుతున్నందున నాయకులు, కార్యకర్తలు అంత వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, మట్టి పెల్లి సైదులు, బుర్రి శ్రీరాములు, అనంత ప్రకాశ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గురుకులాలుగా ఎంపికైన వాటికి నగదు బహుమతి





**సూర్యాపేట జనవరి 10 మనం న్యూస్ః** స్వచ్ఛ గురుకులాలుగా జిల్లాలోని 9 గురుకులల్లో 3 గురుకులాలకు స్వచ్ఛ గురుకులాలుగా ఎంపిక చేసి నగదు బహు మతులను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ఎంపికైన గురుకులాలకు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ చేతుల మీదుగా మంగళవారం నగదు బహు మతులను అంద జేశారు. వీటిలో మొదటి బహుమతి ఇమాంపేట గురుకులాకు రూ. 20వేలు, రెండవ బహుమతి మునగాల రూ. 15వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు చెక్కులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ స్వయంగా అందజేశారు. అనంతరం గురుకులాల డీగ్రీ పరీక్ష టిఎస్‌యుజీ సెట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా రీజనల్ ఆర్సీఓ అరుణ కూమారీ, ప్రిన్సిపల్ శైలజ, ఝాన్సీ రాణి, వెంకటేశ్, రాధకృష్ణమూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, జనవరి 10 (మనం న్యూస్) ః** ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కంటి వెలుగు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం కాన్ఫరెన్సుహాలులో ఈనెల 18నుండి జిల్లాలో చేపట్టే కంటి వెలుగు కార్యక్రమంపై మెడికల్ ఆఫీసర్లతో ఆమె సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ వార్డులలో, గ్రామాలలో కంటి వెలుగు పరీక్షల గురించి ప్రతిఒక్కరికి తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, ఆశా సిబ్బంది ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష జరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 525పరీక్షా కేంద్రాలలో 34టీములు పనిచేస్తాయని, జిల్లాలో మొత్తం 8లక్షల 80వేల 199మందికి కంటి పరీక్షలు చేయడమే లక్ష్యమని, ఈనెల 18నుండి జూన్ 23వరకు వంద పని దినాలలో అందరికి కంటి పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు కేంద్రాలలో నిర్వహించే పరీక్షా పద్ధతులను, ఐఇసి మెటీరియల్ వినియోగాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్ సరోజ, చైల్డ్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి, డాక్టర్ సుమన్, డాక్టర్ వినోద్, మెడికల్ ఆఫీసర్స్, డిప్యూటి డెమో అధికారి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు అవగాహనా సదస్సు



**హుజూర్‌నగర్/ గరిడేపల్లి/ పాలకీడు, జనవరి10, మనం న్యూస్ః** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన సర్వేంద్రియ నయనం ప్రధానం అన్న దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అందత్వంతో బాధపడుతూ రంగుల ప్రపంచాని ఆస్వాదించలేని ప్రజల కోసం క ంటి వెలుగు కార్యక్రమం రూపొందించడం జరిగిందని, ఇట్టి కార్యక్రమం ఈనెల 18నుండి 100 పనిదినాలలో పూర్తి చేయాలని ప్రభత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందస్తూ ప్రణాళికలతో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, సంబంధిత అధికారులందరూ కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పాలత, మండల పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మండల పంచాయితీ అధికారి ఎస్‌కే. మౌలానా, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అంజిరెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గజగంజి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల రెవిన్యూ అధికారులు, ఆప్తమాలిస్టులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



**గరిడేపల్లిలో....**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాసంక్షేమం కోసం తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం కొరకు మండలంలో గ్రామపంచాయితీల్లో కంటి వెలుగు కార్యక్రమానికి అవసరమైనటువంటి ఏర్పాట్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మకమైనటువంటి కంటి వెలుగు కార్యక్రమం ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి అవసరమైన వారికి కళ్లద్దాలను పంపీణీ చేయాలని, అవసరమైతే ఆపరేషన్ ఏర్పాట్లు చేయించడం, వాటికి క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి వచ్చిన అధికారులతో ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సమన్వయంతో చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీడీవో వనజ, మండలస్థాయి అధికారులు, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**పాలకీడులో...**

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటచారి, మండల వైద్యాధికారి సౌమ్య, ఉప ఎంపీపీ ఉపేందర్, ఎంపీవో దయాకర్, ఏపీఎం రమనకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యశోధ, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీరబాలుకు చేయూత అందించాలి



**హుజూర్‌నగర్,జనవరి10,మనంన్యూస్ః** పట్టణంలోని 25వ వార్డుకు గుండెబోయిన వీరబాబు యాక్సిడెంట్ జరిగి ప్రస్తుతం ఖమ్మం ఐసీయూలో బ్రెయిన్ లో బ్లడ్ క్లాబ్ కావడం వలన కోమాస్థితిలో ఉండి ఒక కాలు, చెయ్యి పెరాలసిస్ వచ్చి చికిత్స పొందుతున్న మిత్రుడి కోసం సీతారాంనగర్ కాలనీవాసులు కాస్తయినా ఆదుకోవాలన్న సంకల్పంతో సులువ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీతారాంనగర్ కాలనీలో గడగడపకు వెళ్లి చందాలు వసూలు చేసి వీరబాబు కుటుంబానికి రూ. 1లక్ష రూపాయలకు పైగా వసూలు చేసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సులువ చంద్రశేఖర్ మాట్లాడుతూ.... వీరబాబు వాచ్‌మెన్ విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు, అతనీ తండ్రి వెంకన్న రోజువారి కూలీకి వెళ్లి వారి కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆ కుటుంబానికి ప్రతిఒక్కరూ చేయూత అందించాలని కోరారు. విరాళం ఇచ్చే వారు 9908204203 సోమగాని వీరబాబు నెంబర్‌కు పంపించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విరాళాలు ఇచ్చిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్లావుల వీరయ్య, శీతల రోషపతి, శీలం సైదులు, ఓర్సు వెంకన్న, పుల్లయ్య, సోమేష్, సైదులు, వీరబాబు, శివకృష్ణ, రమేష్, శివకుమార్, సాయి, సైదులు, శ్రీను, వంశీ, నర్సింహరావు, బద్రి, అశోక్, సీతారాములు, శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాల్–మర్రిగూడ రహదారి పనులు త్వరిగతిన పూర్తి చేయాలి

## పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ప్రజలు : పట్టించుకోని అధికారులు



**చింతపల్లి జనవరి 10(మనం న్యూస్):** మాల్–మర్రిగూడ రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనిప్రజలు మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి చల్లం పాండురంగారావు మాట్లాడుతూ.....గుత్తేదారు...ప్రభుత్వ అధికారులు కుమ్మకై నిర్మాణ పనులు నత్తనడకగా నిర్వహిస్తుండం వల్ల ఎంతో మంది ప్రజలు తీవ్ర గాయాలకు పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రహదారిపై కంకర ఇష్టారాజ్యంగా పోసి నీటీతో చదును చేయకుండా వదిలేయడం ద్వారా వాహనదారులుతీవ్ర ఇబ్బందులు పడుతూ గమ్య స్థానాలకు చేరుకుంటున్నారన్నారు. ఈ విషయంపై జూన్ 22న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అధికారులు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రహదారి గుండా మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్తున్నారేతప్ప నిర్మాణ పనులపై చర్యలు తీసుకోకపోవడం చాల బాధకరమన్నారు. యాచారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని నచ్చచెప్పడం ద్వారా ఆందోళనకారులు ధర్నా విరమించారు. ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య, గాలయ్య, గొల్లపల్లి వెంకటయ్య, కృష్ణ, రాజేష్, ప్రజలు పాల్గొన్నారు.



# ఇండియన్ టీ కంపెనీ,మోన్‌స్టార్ ఫుడ్ ప్లాజా రెస్టారెంట్ అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

**కోదాడ, జనవరి 10 మనం న్యూస్ః** కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్ రోడ్డు ఎస్‌హెచ్‌ఎఐ 65వ జాతీయ రహదారి ప్రక్కన మోన్‌స్టార్ ఫుడ్ ప్లాజా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మించారని సామాజిక కార్యకర్త గువ్వల సంగీతరావు డీఎల్పిఓ శ్రీరాములుకి వనతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మాట్లాడుతూ మోన్‌స్టార్ ఫుడ్ ప్లాజా అక్రమ కట్టడాలతో నిర్మించి వారు వ్యాపారం నిర్వహిస్తున్నారని దానికి సంబందించిన వినతి ప్రతాన్ని సంబందిత అధికారులకు కలెక్టర్‌కి అందించామని తెలిపారు.సంబందిత అధికారులు అక్రమ ఈ ప్రదేశంలో కట్టడాలు నిర్మించవద్దు అని తెలిపినా నిర్మించినారు అని తెలిపారు.ఇకనైన అధికారు సంబందిత అక్రమ కట్టడాలపై పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# ప్రతి ఒక్క కార్మికులు ఈశ్రమ్ కార్డుని తప్పని సరిగా తీసుకోవాలిఃకె మంజుల

**కోదాడ, జనవరి 10 మనం న్యూస్ః** కోదాడ పట్టణ పరిధిలోని ది కోదాడ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ భవనమందు ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేసినారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా కార్మిక శాఖ అధికారి కె మంజుల హజరై ప్రతి కార్మికుడు ఈశ్రమ్ కార్డు తీసుకోవాలని దాని వల్ల జరిగే ఉపయోగాలను కార్మికులకు వివరించారు.ప్రతి కార్మికుడు బిఓసి కార్డు తీసుకోని దానివల్ల సమకూర్చే ప్రయోజనాలను కార్మికులకు వివరించారు.ఈశ్రమ్ అనేది కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని బిఓసి అనేది రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వివరించారు.గ్రామాలలో లేబర్ కార్డులు చేయించుతానని మీ ఇంటికి వచ్చే వారిని నమోద్దు వారిని నమ్మి మీరు డబ్బులు ఇవ్వవద్దు అని తెలిపారు.లేబర్ కార్డు,ఈశ్రమ్ కార్డులపై ఏమైన అనుమానాలు వుంటే సంబందింత లేబర్ కార్యాలయానికి వచ్చి తెలిలుసుకోని లేబర్ కార్డు పోందాలని తెలిపారు.ఈశ్రమ్ కార్డుని బుట్టలలో పూలు,చేపటు కూరగాయలు అమ్ముకోనే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల రాజేశ్వరరావు,యూనియన్ అధ్యక్షులు పెద్ది శేషగిరిరావు,ప్రధాన కార్యదర్శి చకిలం వెంకటేశ్వరరావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ అబ్దుల్,ప్రచార కార్యదర్శి షేక్ నాగుల్ మీరా కోశాధికారి మల్లెం సూర్యప్రకాష్ చారి చారుగుండ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిఃఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి



**కోదాడ, జనవరి 10 మనం న్యూస్ః** ఈ నెల 18వ తూదిప తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం గురించి కోదాడ మండల పరిధిలో ఎంపిడివో ఆఫీస్‌లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పంచాయితీ సెక్రెటరీలు,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలకు, విఆర్‌ఏలు, ఆర్‌పీలు, ఐకేపి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజల అందరికి కంటి పరిక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.అంధత్వ రహిత సమాజ స్థాపన ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని కోరారు.గ్రామాలలో నిర్మిత సమయానికి నిర్వహించే ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు మరియు పాలకవర్గం అధికారులకు చేయుత నిచ్చి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూసుకోవాలని అన్నారు.కళ్ళ అద్దాలు అవసరమైన వారికి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ,ఆరోగ్య అధికారులు,సర్పంచ్‌లు పంచాయితీ సెక్రెటరీలు,అధికారులు పాల్గొన్నారు.